







ప్రజా రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్

EVENING 6PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 146 + Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 2 + https:www.prajarepublic.com + వెల - 1/-   బుధవారం 01 జనవరి 2024

RNI No: APTEL/2023/87888   Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole


# భారతీయులకు చైనా గుడ్ న్యూస్

## .. మరో ఏడాది తగ్గింపు వీసా ధరలే

**భారతీయులకు మరో ఏడాది పాటు వీసా ఫీజుల తగ్గింపు కొనసాగుతుందని చైనా రాయబార కార్యాలయం ప్రకటించింది.**



**జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** సరిహద్దుల్లో ఉద్రిక్తతలను తగ్గించుకునేలా భారత్, చైనా ఇటీవల కీలకమైన గస్తీ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఇరుదేశాల దౌత్య సంబంధాలను మరింత మెరుగుపర్చుకునేలా తాజాగా డ్రాగన్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారతీయులకు వీసా ధరల పై తగ్గింపును మరో ఏడాది పొడిగించింది. ఈ మేరకు భారత్లోని చైనా ఎంబసీ ప్రకటించింది.2025 డిసెంబరు 31 వరకు వీసా ఫీజుల తగ్గింపు కొనసాగుతుందని వెల్లడించింది. చైనా ను సందర్శించే విదేశీయుల ప్రయాణ విధానాలను క్రమబద్ధీకరించడం కోసం ఈ చర్యలు చేపట్టామని దౌత్య కార్యాలయం వెల్లడించింది. గతేదాది ఈ వీసా ధరలను తగ్గించారు. అప్పటినుంచి సింగిల్ ఎంట్రీ వీసాలకు రూ.2,900, డబుల్ ఎంట్రీ వీసాలకు రూ.4,400 వసూలుచేస్తున్నారు. ఆరు నెలల గడువు ఉండే మల్టిపుల్ ఎంట్రీ వీసాకు రూ.5900, సంవత్సరం, అంతకంటే పైబడి గడువు ఉండే మల్టీ ఎంట్రీ వీసా రూ.8,800 చెల్లించాల్సి ఉంటుంది.వాస్తవాధీన రేఖ వెంబడి ఉద్రిక్తతలను తగ్గించుకోవడం కోసం భారత్ , చైనా ఇటీవల గస్తీ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. దీనిపై అప్పట్లో భారత రక్షణ శాఖ స్పందిస్తూ.. పరస్పర భద్రత కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పలుమార్లు దౌత్యపరమైన చర్చలు జరిపిన అనంతరం ఈ ఒప్పందం జరిగినట్లు పేర్కొంది.

# విజయవాడ కనక దుర్గమ్మను దర్శించుకున్న సీఎం చంద్రబాబు

**ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మను దర్శించుకున్నారు.**



**విజయవాడ, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** ఏపీ సీఎం చంద్రబాబు విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. అంతకు ముందు అర్చకులు, సిబ్బంది ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం పండితులు ఆయనకు వేదాశీర్వచనాలిచ్చారు. తీర్థ ప్రసాదాలను అందజేశారు . నూతన సంవత్సరం సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చి జగన్మాతను దర్శించుకుంటున్నారు.దర్శనానంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలతో పాటు విదేశాల్లో ఉన్న భారతీ-యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దుర్గమ్మను దర్శించుకోవడం సంతోషంగా ఉందని చెప్పారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు వివరించారు. ఈ ఏడాది అన్నింటా శుభం జరుగుతుందని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. అందరికీ ఆదాయం పెరిగి, సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్లు చంద్రబాబు చెప్పారు. సీఎం చంద్రబాబు రాజభవన్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కొత్త ఏడాది ప్రభుత్వ లక్ష్యాలపై గవర్నర్తో సీఎం చంద్రబాబు చర్చించారు.

# విశ్వవేదికపై విజయ గీతికగా తెలంగాణ ప్రస్థానం ఉండాలి : సీఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.**



**హైదరాబాద్, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. "నవ వసంతంలో విశ్వవేదికపై విజయ గీతికగా తెలంగాణ స్థానం, ప్రస్థానం ఉండాలి. ప్రతి ఒక్కరి జీవితంలో ఈ నూతన సంవత్సరం శుభ సంతోషాలను నింపాలని మనసారా కోరుకుంటున్నా. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు" అని రేవంత్రెడ్డి తెలిపారు.

# కొడాలి నాని ప్రధాన అనుచరుడు కాళీకి వైద్య పరీక్షలు

**కొడాలి నాని ప్రధాన అనుచరుడు మెరుగుమాల కాళీని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలు చేయనున్నారు.**



**గుడివాడ, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు, కృష్ణా జిల్లా వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీని పోలీసులు ఆసుపత్రికి తరలించారు. గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలు చేయనున్నారు. అనంతరం కోర్టుకుగుడివాడ తెదేపా కార్యాలయం, రావి వెంకటేశ్వరరావుపై దాడి కేసులో కాళీ కీలక సూత్రధారి. పరారీలో ఉన్న ఆయన్ను మంగళవారం పోలీసులు అదుపులోకి తీసుకుని గుడివాడ తీసుకువచ్చారు. అనంతరం అరెస్టు చేసి పోలీసు స్టేషన్కు తరలించారు.

# 2025లో సీఎం చంద్రబాబు తొలి సంతకం .. 1,600 మంది పేదలకు లబ్ధి

**ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) లోని నిధుల విడుదలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు.**



**అమరావతి, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్)లోని నిధుల విడుదలకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ మేరకు రూ.24 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధుల విడుదలకు ఆమోదం తెలుపుతూ 2025లో చంద్రబాబు తొలి సంతకం చేశారు. తద్వారా 1,600 మంది పేదలకు లబ్ధిచేకూరనుంది. గత ఏడాది అధికారంలోకి వచ్చినప్పటి నుంచి డిసెంబరు 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ కింద రూ.124.16 కోట్ల నిధులు విడుదల చేసింది. 9,123 మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలిగించింది.

# పేర్ని నాని సతీమణికి మరోసారి పోలీసుల నోటీసులు

**రేషన్ బియ్యం మాయం కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధకు పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు.**



**మచిలీపట్నం, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** రేషన్ బియ్యం మాయం కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి జయసుధకు పోలీసులు మరోసారి నోటీసులు ఇచ్చారు. కేసు విచారణలో భాగంగా మధ్యాహ్నం 2 గంటలకు ఆర్ పేట పోలీస్ స్టేషన్కు రావాలని పేర్కొన్నారు.ఈ కేసులో జయసుధకు ఇప్పటికే న్యాయస్థానం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. పోలీసు విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు పేర్ని నాని నివాసానికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో డోర్కి నోటీసులు అతికించి వచ్చారు.

# బైక్ ను ఢీకొన్న లారీ .. ముగ్గురి మృతి

**బాపట్ల జిల్లా మార్టూరు మండలం దేగరమూడి సమీపంలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంచోటు చేసుకుంది.**




**మార్టూరు, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** బాపట్ల జిల్లా మార్టూరు మండలం దేగరమూడి సమీపంలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లారీ ఢీకొనడంతో బైక్పై ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు. పోలీసులు సంఘటనాస్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# 2024.. చరిత్ర తిరగరాసిన సంవత్సరం : చంద్రబాబు

**2024.. చరిత్ర తిరగరాసిన సంవత్సరం అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లు ప్రజలు పడిన ఇబ్బందులకు విముక్తి కలిగిందన్నారు.**



**మంగళగిరి, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** 2024.. చరిత్ర తిరగరాసిన సంవత్సరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లు ప్రజలు పడిన ఇబ్బందులకు విముక్తి కలిగిందని, ఇదే సమయంలో మీడియా కూడా ఇబ్బంది పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని పేర్కొన్నారు. జగన్.. చివరకు అధికారులను కూడా గత ఐదేళ్లు బురద గుంతలో తోసేశారని విమర్శించారు.

# 2025: నూతన సంవత్సర వేడుకలు .. హైదరాబాద్ లో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

**నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మంగళవారం భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి.**



**హైదరాబాద్, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మంగళవారం భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 1,184 కేసులు నమోదయ్యాయి. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 619 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు తగిన చర్యలు చేపట్టారు. ఆకతాయిలు, మందుబాబులపై దృష్టి సారించారు.

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్ స్పెషల్
ప్రతి అక్షరం ప్రజల కోసం



# సల్మాన్ ఖాన్ ను అపార్థం చేసుకున్నా: భాగ్యశ్రీ

'మైనే ప్యార్ కియా'తో బాలీవుడ్లో హిట్ పెయిర్గా గుర్తింపు తెచ్చుకున్నారు సల్మాన్ ఖాన్, భాగ్యశ్రీ ఈ సినిమా షూట్ సమయంలో సల్మాన్ ను తప్పుగా అర్థం చేసుకున్నానని ఆమె అన్నారు.



'మైనే ప్యార్ కియా' తో దేశవ్యాప్తంగా గుర్తింపుతెచ్చుకున్నారు నటి భాగ్యశ్రీ సల్మానాఖాన్ హీరోగా నటించిన ఈ చిత్రంలో ఆమె సుమన్ పాత్రలో యాక్ట్ చేసి.. తన అందచందాలతో యువ హృదయాలను కొల్లగొట్టారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సల్మాన్ఖాన్ గురించి మాట్లాడారు. ఆ సినిమా నాటికే తాను హిమాలయ దాసానితో ప్రేమలో ఉన్నానని అన్నారు. ఒకానొక సమయంలో తాను సల్మాన్ను అపార్థం చేసుకున్నానని తెలిపారు.ఇదీ చదవండి: నాగవంశీ తీరుపై బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ ఆగ్రహం "మైనే ప్యార్ కియా' చిత్రీకరణ వల్ల సల్మాన్తో నాకు మంచి రిలేషన్ ఏర్పడింది. చిత్రీకరణ జరుగుతున్న రోజుల్లో ఓసారి సల్మాన్ నా పక్కన కూర్చొని చెవిలో ఒక ప్రేమ పాట పాడారు. ఆ రోజంతా నావెంట పడ్డారు. ఆయన ప్రవర్తన నాకు ఏమాత్రం అర్థం కాలేదు. ఆయన నన్ను ఆట పట్టిస్తున్నారని అనుకున్నా. కొంతసేపటికి అది హద్దులు దాటింది. 'మీరెందుకు ఇలా చేస్తున్నారు?' అని కోప్పడ్డాను. వెంటనే ఆయన పక్కకు తీసుకువెళ్లి.. 'నువ్వు ఎవరితో ప్రేమలో ఉన్నావో నాకు తెలుసు. నీ లవర్ హిమాలయ గురించీ తెలుసు. ఆయన్ని ఒక్కసారి సెట్కు పిలవొచ్చు కదా' అన్నారు. నా లవ్రీ ఆయనకు ఎలా తెలిసిందా..! అని ఆశ్చర్యపోయా. ఆ రోజంతా ఆయన ఎందుకు అలా ప్రవర్తించారో అప్పుడు అర్థమైంది. నా గురించి తెలిసి నన్ను ఆట పట్టించడానికే ఆ విధంగా చేశారని తెలుసుకున్నా" అని భాగ్యశ్రీ చెప్పారు.సూరజ్ బర్జాత్యా తెరకెక్కించిన ఈ చిత్రంతో భాగ్యశ్రీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. ఈ సినిమా విడుదలైన కొంతకాలానికే ఆమె హిమాలయ దాసానీతో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారు. పెళ్లి తర్వాత కూడా కొన్ని సినిమాల్లో యాక్ట్ చేశారు. పిల్లలు పుట్టిన తర్వాత కుటుంబానికి ప్రాధాన్యం ఇస్తూ కెరీర్ నుంచి విరామం తీసుకున్నారు. ఇటీవల 'రాధేశ్యామ్', 'తలైవి', 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' వంటి చిత్రాల్లో నటించారు. ఆయా చిత్రాలు మిశ్రమ స్పందనలు అందుకున్న విషయం తెలిసిందే.

# పవన్ ఫ్యాన్ కు అదిరిపోయే న్యూస్ .. 'హరి హర వీరమల్లు' అప్డేట్



పవన్కల్యాణ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'హరి హర వీరమల్లు' క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వంలో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ మూవీగా ఇది సిద్ధమవుతోంది. తొలి భాగానికి సంబంధించి చిత్రీకరణ ముగింపుదశకు చేరుకున్న విషయం తెలిసిందే. ఇందులో పవన్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా.. స్వాతంత్ర్యం కోసం ఓ యోధుడుగా కనిపించనున్నారు. 2025 మార్చి 28న ఈ చిత్రం మొదటి భాగం ప్రేక్షకుల ముందుకురానుంది. న్యూ ఇయర్ సందర్భంగా ఈ చిత్రబృందం ఓ అప్డేట్ను పంచుకుంది. ఇందులో పవన్ కల్యాణ్ ఓ పాట పాడినట్లు తెలిపింది. జనవరి 6న ఈ పాటను విడుదల చేయనున్నారు.రెండు భాగాలుగా రానున్న ఈ మూవీ తొలిభాగం 'హరిహర వీరమల్లు పార్ట్ 1: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో విడుదల కానుంది. అనుపమేఖేర్, బాబీ దేవోల్, నిధి అగర్వాల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్త కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎం. కీరవాణి స్వరాలు అందిస్తున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఇది రానుంది. ఇందులోని 'మాట వినాలి' అనే పాటను పవన్ )స్వయంగా ఆలపించారు. దీంతో ఆయన పాటల లిస్టో మరో సాంగ్ చేరింది. దీంతో ఆయన అభిమానులు పవన్ కల్యాణ్ తెరపై కనిపిస్తేనే అభిమానులకు పూనకాలు వస్తాయి. పాటల్లో ఆయన వేసే డ్యాన్స్ మూమెంట్స్కు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. అదే పాటను ఆయన స్వయంగా ఆలపించి తెరపై డ్యాన్స్ చేస్తే అభిమానులకు సంబరమే. అలా ఇప్పటివరకు పవన్ తాను నటించిన కొన్ని సినిమాల్లో పాటలు పాడి అలరించారు. అవేంటంటే.. మాట వినాలి (హరి హర వీరమల్లు) కొడకా కోటేశ్వరరావు కరుసైపోతవురో (అజ్ఞాతవాసి)కాటమ రాయుడా కదిరి నరసింహుడా (అత్తారింటికి దారేది) కిల్లీ ఢిల్లీ ఢిల్లీ నమిలాక బాగున్నదే (గుడుంబా శంకర్) నువ్వు సారా తాగుడు మానురన్నో (జానీ) బై బయ్యే బంగారు రమణమ్మ.. ( ఖుషి) తాటి చెట్టు ఎక్కలేవు.. తాటి కల్లు దింపలేవు (తమ్ముడు)సంబరపడుతున్నారు.

## రిపబ్లిక్ సినిమా CINEMA

### ప్రశంసలు సరే .. ఆ చిత్రానికి ప్రేక్షకుల ఆదరణ సరిగ్గా లభించలేదు: సిద్ధార్థ్

పాయల్ కపాడియా తెరకెక్కించిన 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్ చిత్రాన్ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నటుడు సిద్ధార్థ్. ఆ చిత్రానికి మన దేశంలో తగినంత గుర్తింపు లభించలేదని అన్నారు.



దక్షిణాది, బాలీవుడ్కు చెందిన దర్శక నిర్మాతలతో కలిసి ఇటీవల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు నటుడు సిద్ధార్థ్. సినీ పరిశ్రమలో ప్రస్తుత పరిస్థితులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మంచి కథలతో కొన్ని చిత్రాలు రూపొందినప్పటికీ వాటికి మన దేశంలో సరైన గుర్తింపు ఉండటం లేదన్నారు. పాయల్ కపాడియా తెరకెక్కించిన 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్ ఇందుకు ఉదాహరణగా చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆ సినిమా ఎన్నో అవార్డులు రివార్డులు అందుకున్నప్పటికీ.. మన దేశంలో మాత్రం ప్రేక్షకులు దానిని ఆదరించలేదని తెలిపారు."దర్శకురాలు పాయల్ కపాడియాకు సంబంధించిన ఓ వైరల్ వీడియోను ఇటీవల నేను చూశా. అందులో ఆమె తాను తెరకెక్కించిన 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' సినిమా గురించి ప్రేక్షకులతో మాట్లాడుతూ కనిపించారు. ఈ చిత్రాన్ని తాము చూడాలనుకుంటున్నామని కొంతమంది ఆమెకు చెప్పారు. దానిపై ఆమె స్పందిస్తూ.. తన సినిమా విడుదలైందని.. ప్రేక్షకులు అనుకున్నస్థాయిలో రాకపోవడంతో దాన్ని థియేటర్ల నుంచి తీసేశారని చెప్పారు. కేన్స్ చిత్రోత్సవాల్లో అవార్డు, గోల్డెన్ గ్లోబ్ నామినేషన్తో పాటు వివిధ అవార్డులకు నామినేట్ అయిన ఈ చిత్రాన్ని మన దేశంలో ప్రేక్షకులు సరిగ్గా వీక్షించలేదు. ఆ సినిమాకు ఇంకా ఎంతో ఆదరణ రావాల్సింది" అని సిద్ధార్థ్ తెలిపారు.కని కుశ్రుతి, దివ్య ప్రభ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్' . ముంబయి నర్సింగ్ హోమ్లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథే ఇది. ఇద్దరూ కలిసి ఓ బీచ్ టౌన్కు రోడ్ ట్రిప్కు వెళ్తారు. ఆ తర్వాత వారి జీవితాలు ఎలా మారాయి? అన్నదే చిత్ర కథాంశం. ఈ సినిమాకు అంతర్జాతీయ పబ్లికేషన్స్ మంచి రివ్యూలు వచ్చాయి. కేన్స్ ఉత్సవంలో 'గ్రాండ్ పిక్స్' అవార్డు గెలుచుకుంది. 30 ఏళ్ల తర్వాత భారతీయ చిత్రానికి దక్కిన గౌరవమిది. బెస్ట్ నాన్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ మోషన్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్ విభాగాల్లో ఈ చిత్రం గోల్డెన్ గ్లోబ్ అవార్డులకు నామినేట్ అయింది. తెలుగులో ఈ చిత్రాన్ని రానా విడుదల చేశారు. జనవరి 3 నుంచి ఇది డిస్నీ ం హాట్ స్టార్ వేదికగా విడుదల కానుంది.


## చరిత్రలో నేటి ప్రత్యేకత


- 2004: అంతర్జాతీయ సార్వజనీన దినోత్సవం
- 1894: బెంగాలి గణిత శాస్త్రవేత్త సత్యేంద్రనాథ్ బోస్ జననం (మ.1974). (చిత్రంలో)
- 1909: వేద పండితుడు, గాంధేయవాది, ప్రాచీన గ్రంథాల అనువాదకుడు చర్ల గణపతిశాస్త్రి జననం (మ.1996).
- 1923: స్వరాజ్ పార్టీ కాంగ్రెస్-ఖిలాఫత్ స్వరాజ్ పార్టీగా స్థాపించబడింది.
- 1940: తెలుగు గ్రంథకర్త పానుగంటి లక్ష్మీ నరసింహారావు మరణం (జ.1865).
- 1951: ఉర్దూ కవి అష్ఫక్ హుస్సేన్ జననం.
- 1955: రసాయనశాస్త్రవేత్త, శాంతిస్వరూప్ భట్నాగర్ మరణం (జ.1894)
- 1972: మణిపూర్ రాష్ట్రంగా అవతరించింది.
- 2007: తెలుగు సినిమా నిర్మాత డూండీ మరణం (జ.1941).



అంతర్జాతీయ సార్వజనీన దినోత్సవం


సత్యేంద్రనాథ్ బోస్


చర్ల గణపతిశాస్త్రి


లక్ష్మీ నరసింహారావు


అష్ఫక్ హుస్సేన్


భట్నాగర్


మణిపూర్ రాష్ట్రంగా


డూండీ

## రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

### వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్ షిప్ లో భారత్ సత్తా .. వైశాలికి కాంస్యం

వరల్డ్ బ్లిట్జ్ చాంపియన్ షిప్ లో భారత్ కు చెందిన ఆర్. వైశాలి కాంస్య పతకం సాధించింది.



చెస్ క్రీడా ప్రపంచంలో భారత్ మరోసారి సత్తా చాటింది. వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్షిప్ లో ఆర్. వైశాలి కాంస్యం సాధించింది. క్వార్టర్ ఫైనల్స్లో మహిళల విభాగంలో చైనాకు చెందిన జు జినార్పై ఆమె 2.5-1.5 తేడాతో గెలిచింది. సెమీస్లో చైనాకు చెందిన వెంజున్ చేతిలో 0.5-2.5 తేడాతో ఓడిపోయింది.ఇదే ర్యాపిడ్ ఈవెంట్లో కోనేరు హంపి టైటిల్ను గెలుచుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం వైశాలి కాంస్యం సాధించి దేశ కీర్తిని మరింత పెంచింది. చెస్ గ్రాండ్మాస్టర్, ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ ఆమె విజయంపై స్పందించారు. వైశాలిపై ప్రశంసలు కురిపించారు. "వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్ షిప్ లో పతకం సాధించిన వైశాలికి అభినందనలు. దేశం మరింత గర్వపడేలా చేసింది" అని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా పేర్కొన్నారు.ఇదీ చదవండి: కొన్టస్ వైపు బలంగా కొట్టేందుకు జైస్వాల్ ప్రయత్నించాడు: స్మిత్ కీలక వ్యాఖ్యలు ఇక పురుషుల విభాగానికి వస్తే.. ఓపెన్ విభాగంలో ప్రపంచ నంబర్వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్సన్ రష్యాకు చెందిన ఇయాన్ నెపోమ్నియాచితో తలపడ్డారు. కానీ, మూడు సార్లు గేమ్ డ్రాగా ముగిసింది. దీంతో టైటిల్ను ఇద్దరూ పంచుకోవాల్సి వచ్చింది.

## ఆరోగ్యం


# వీళ్లు పొరపాటున కూడా చపాతీలు తినకూడదు ..ఆరోగ్యానికి ఎంత ప్రమాదమో తెలుసా?



దేశంలో చాలా మంది చపాతీలు చేసుకుని తింటారు. ఉత్తర భారతదేశంలో చపాతీ లేదా రోటీ వారి భోజనంలో ముఖ్యమైన భాగం. చాలా మంది ఇళ్లల్లో గోధుమ పిండితో చేసిన చపాతీని దాదాపు తింటారు. చాలా మంది ఇళ్లల్లో మార్నింగ్ బ్రేక్ఫాస్ట్, నైట్ డిన్నర్లో చపాతీలను ఆహారంగా తీసుకుంటారు. కొందరు బరువు తగ్గాలనుకునేవారు రాత్రి సమయాల్లో చపాతీలు మాత్రమే తింటారు. చపాతీలు తినడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. కార్బోహైడ్రేట్స్ ఎక్కువగా ఉండటం వల్ల చపాతీలు తినడం వల్ల రోజుకు సరిపడా శక్తి లభిస్తుంది. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. ఆరోగ్య ప్రయోజనాలున్నప్పటికీ, కొందరు మాత్రం చపాతీలు తినకూడదు. వీరు చపాతీలకు దూరంగా ఉండాలి. చపాతీలు ఎవరు తినకూడదో ఓ లుక్కేద్దాం.



### అలసట సమస్యలు ఉన్నవారు..



చిన్న చిన్న పనులకే కొందరు అలసిపోతుంటారు. కొంచెం దూరం నడిచినా అలసట, ఆయాసంతో బాధపడేవారు చపాతీలు తినకపోవడమే మేలు అంటున్నారు ఎక్స్పర్ట్స్. ఎందుకంటే గోధుమ పిండిలో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని బర్న్ చేయడం చాలా కష్టం. దీంతో.. రక్తంలో షుగర్ సాయిలు పెరుగుతాయి. ఈ ఎఫెక్ట్తో అలసట, నీరసం వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా శక్తి తగ్గడం వల్ల ఆకలి పెరుగుతుంది. అందుకే అలసట సమస్య ఉన్నవారు చపాతీలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

### డయాబెటిస్ రోగులు..



ప్రస్తుత కాలంలో డయాబెటిస్ అనేది అతి పెద్ద ముప్పుగా మారింది. డయాబెటిస్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. చిన్నా పెద్దా తేడా లేకుండా చాలామంది ఈ మహమ్మారితో బాధపడుతున్నారు. డయాబెటిస్ వచ్చిన వారి రక్తంలో షుగర్ లెవల్స్ హెచ్చు తగ్గులకు గురవుతాయి. అయితే, చాలా మంది డయాబెటిస్ పేషంట్లు రైస్ బదులు చపాతీలు తింటుంటారు. అయితే, వాళ్లు చేసే తప్పు ఇదే. షుగర్ రోగులు చపాతీలు తినకూడదంటున్నారు నిపుణులు. ఇందులో అమిలో పెక్టిన్ అనే స్టార్చ్ మూలాలు ఉంటాయి. ఇవి రక్తంలో షుగర్ లెవల్స్ పెంచుతాయి. అందుకే షుగర్ ఉన్నవారు చపాతీలు ఎక్కువగా తినకూడదు. ఒక వేళ తినాలనిపిస్తే వైద్యుణ్ని సంప్రదించి సలహా తీసుకోవడం ఉత్తమం.

### అధిక బరువు లేదా ఊబకాయం..



ఈ రోజుల్లో చాలా మంది అధిక బరువు లేదా ఊబకాయ సమస్యలతో బాధపడుతున్నారు. ఇలాంటి వారు బరువు తగ్గడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. అన్నం మానేసి చపాతీలు తింటే బరువు తగ్గుతారని భావిస్తారు. అందుకే అన్నం బదులు చపాతీలు తింటారు. అయితే, ఇలా చేయడం వల్ల బరువు తగ్గకపోగా.. మరింత పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే గోధుమ పిండిలో ఉండే గ్లూటెన్, కార్బోహైడ్రేట్లు శరీరంలో కొవ్వు నిల్వచేస్తాయి. ఈ కొవ్వు అంత ఈజీగా బర్న్ అవ్వదు. దీంతో.. బరువు పెరిగే ప్రమాదముంది. అందుకే ఇలాంటి వారు గోధుమ రొట్టెలకు దూరంగా ఉండాలి. గోధుమ పిండికి బదులుగా రాగి, జొన్న, సజ్జ పిండిలతో చేసిన రొట్టెలు తినడం మేలు.

### థైరాయిడ్..



థైరాయిడ్ హార్మోను సవ్యంగా విడుదలైనప్పుడే శరీరంలో ప్రతి కణం సరిగ్గా పనిచేసి, జీవక్రియ పనితీరు బాగుంటుంది. ఆ హార్మోన్ విడుదలలో సమతుల్యం లోపిస్తే.. సమస్యలు తప్పవు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు చపాతీలు తినకూడదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే గోధుమ పిండిలో గ్లూటెన్ అధికంగా ఉంటుంది. ఇది ఆటో ఇమ్యూన్ థైరాయిడ్ వ్యాధుల ముప్పును పెంచుతుంది. దీంతో.. థైరాయిడ్ సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదముంది. అందుకే ఈ సమస్య ఉన్నవారు చపాతీలు ఎక్కువగా తినకూడదు.

### జీర్ణ సమస్యలు..



చాలా మందికి అజీర్తి, గ్యాస్, ఎసిటిడీ, అజీర్ణం వంటి జీర్ణ సమస్యలు ఉంటాయి. ఇలాంటి వారు చపాతీల్ని ఎక్కువగా తినకూడదు. చపాతీలు ఎక్కువగా తినడం వల్ల అవి త్వరగా జీర్ణమవ్వవు. దీంతో.. మీ జీర్ణ సమస్యలు మరింతగా పెరుగుతాయి. గోధుమ పిండిలో ఉండే గ్లూటెన్ పేగుల్లో మంటకు కారణమవుతుంది. శరీరంలో ఇన్ఫ్లమేషన్ లెవల్స్ పెంచుతుంది. దీంతో.. జీర్ణ సమస్యలు ఎక్కువ అవుతాయి. అందుకే ఈ సమస్యలతో బాధపడేవారు చపాతీల్ని ఎక్కువగా తినకూడదు.

### రోజుకు ఎన్ని చపాతీలు తినాలి?

ప్రతి రోజు ఎన్ని చపాతీలు తినాలో కచ్చితంగా తెలుసుకోవాలి. ఎక్కువ చపాతీలు తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే ముప్పు ఉంది. ప్రతి రోజు మీడియం సైజులో ఉన్న చపాతీలను రెండు నుంచి మూడు తింటే సరిపోతుంది. అంతేకాకుండా గోధుమ పిండికి బదులు ఇతర తృణధాన్యాల పిండిని వాడి రొట్టెలు చేసుకుని తినడం మేలు. రోజూ బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్లో చపాతీలు తినడం అంత మంచిది కాదు. చపాతీలు ఎక్కువ తినడం వల్ల ఆరోగ్యానికి ముప్పు కలగవచ్చని నిపుణులు అంటున్నారు.

**గమనిక..** ఇది సోషల్ సమాచారం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, సంబంధిత నిపుణుల ప్రకారం ఈ వివరాలు అందించాం. వ్యక్తుల ఆరోగ్యాన్ని బట్టి ఫలితాలుంటాయి. వీటిని పాటించేముందు.. సంబంధిత నిపుణుడిని సంప్రదించడం శ్రేయస్కరం. అలాగే, హెల్తీ లైఫ్ స్టైల్, సరైన ఆహారం కూడా తీసుకోవడం మీ ఆరోగ్యానికి ఎంతో మేలు.